జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 16 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 7



# గంజాయి సరఫరా, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి


- నేర సమీక్షా సమావేశం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గంజాయి వినియోగించే అవకాశం ఉన్న నిర్మానుష ప్రాంతాలు, శివారు ప్రాంతాలు,ఖాళీ ప్రదేశాలు,పాడుబడిన భవనాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నిర్మానుష ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి వినియోగం, విక్రయాలు, సరఫరాకు పాల్పడితే గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు

మిగతా 2 లో...

వినియోగదారులకు నమ్మబలికే మాటలు చెప్పి వారి గ్యాస్ పుస్తకాలను తీసుకోవడం.. మీకు అవసరమైనప్పుడు సిలిండర్ అందిస్తామని చెప్పి, సదరు వినియోగదారుల పుస్తకాల ద్వారా వారి ఫోన్ నెంబర్ తోనే గ్యాస్ సిలిండర్లు బుకింగ్ చేసి ఆ సిలిండర్లను అధిక ధరలకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. ఇదంతా జరిగేది ఎక్కడో అనుకుంటే పొరపాటే.. స్వయాన బోనకల్ మండల కేంద్రంలో జరుగుతున్న సంఘటన ఇది.



## గ్యాస్ బ్లాక్ దందాకు
# అడ్డూ అదుపూ లేదా?

2 లో..

- వినియోగదారుల గ్యాస్ పుస్తకాలతో అక్రమ బుకింగ్..
- బ్లాక్‌లో సిలిండర్ల అమ్మకాలు!
- అమాయకులే వారి టార్గెట్..
- రూ.1,500–1,600కు బ్లాక్ లో గ్యాస్ సిలిండర్..?
- అధికారుల శీతకన్ను!
- మూడు పువ్వులు - ఆరు కాయలుగా సాగుతున్న గ్యాస్ అక్రమ వ్యాపారం?
- మాయ మాటలతో లబ్ధిదారులనుంచి గ్యాస్ పుస్తకాలు తీసుకుని.. అధిక ధరలకు సిలిండర్ల అమ్మకాలు.
- అన్నీ తెలిసినా అధికారుల మౌనం..?



# పక్కదారి పడుతున్న పాలు, కోడిగుడ్లు

కుళ్ళిన కోడిగుడ్లతో పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం!

అధికారుల నిర్లక్ష్య వైఖరిపై విమర్శల జోరు – బాధ్యులైన సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పేద చిన్నారులు, గర్భిణులు,బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారించి, ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్‌వాడీ వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యం, అక్రమాలు, పర్యవేక్షణా లోపంతో దారితప్పుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తున్న కోడిగుడ్లు, పాలు, ఇతర పౌష్టికాహారం అర్హులకు అందకుండా పక్కదారి పడుతుండటం, కొన్ని ప్రాంతాల్లో నిల్వ ఉండి కుళ్ళిపోయిన కోడిగుడ్లనే చిన్నారులకు

మిగతా 2 లో...

## ప్రజాసేవకు గుర్తింపుగా
# డాక్టర్ నరేందర్ గౌడ్‌కు గౌరవ డాక్టరేట్

- కరోనా సమయంలో ఉచిత మందులు, ఆక్సిజన్, నిత్యావసర సరుకుల పంపిణీ..
- ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు అండగా నిలిచిన సేవలకు గుర్తింపు..
- మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో 'హానరరీ డాక్టరేట్–2026' ప్రదానం
- సామాజిక, ఆరోగ్య సేవలను గుర్తించి ఎంపిక




**తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 15:** చిన్ననాటి నుంచే ప్రజాసేవ పట్ల ఆసక్తిని పెంచుకున్న జూపెడ గ్రామానికి చెందిన మండాది నరేందర్ గౌడ్ చేసిన సామాజిక, వైద్య సేవలకు అరుదైన గౌరవం లభించింది. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు కరోనా మహమ్మారి సమయంలో తన వంతు

మిగతా 2 లో...

## మధిర ట్యాంక్ బండ్ వద్ద గణనాథుని
# నిమజ్జనానికి సర్వం సిద్ధం!

- ముస్తాబైన మధిర ట్యాంక్ బండ్
- పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత వెల్లడి.
- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు.



- శాంతిభద్రతల నడుమ నిమజ్జనోత్సవం విజయవంతం చేయాలని

ప్రజలకు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు విజ్ఞప్తి

2 లో...

## మధిర ట్యాంక్ బండ్ వద్ద గణనాథుని నిమజ్జనానికి సర్వం సిద్ధం!

**మధిర ప్రజా జ్యోతి** వినాయక చవితి నవరాత్రి వేడుకల ముగింపు ఘట్టమైన గణనాథుని నిమజ్జన మహోత్సవానికి మధిర ట్యాంక్ బండ్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తెలిపారు.మంగళవారం ట్యాంక్ బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత, టౌన్ సీఐ డి. రమేష్,మున్సిపల్ కమిషనర్ కె. సామ్యూల్ పాల్, వార్డు కౌన్సిలర్ బోడేపూడి రేవతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,మున్సిపల్,పోలీస్,విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ప్రతి ఏటా ఘనంగా జరిగే వినాయక నిమజ్జన వేడుకలకు ఈసారి మరింత ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలను పూర్తిగా తీర్చిదిద్దామన్నారు.నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లోనూ ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శోభాయాత్ర మరియు నిమజ్జన ప్రాంతంలో భారీ క్రేన్లను సిద్ధంగా ఉంచామని వివరించారు.అలాగే భక్తుల సౌకర్యార్థం పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ సహకారంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.మధిర పట్టణ ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు అందరూ సంయమనంతో వ్యవహరించి,అధికారులకు సహకరించి నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత విజ్ఞప్తి చేశారు.

## గంజాయి సరఫరా, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు నివారణపై ప్రత్యేక దృష్టి పట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవాలని సూచించారు.గంజాయి సరఫరా చేస్తున్న ప్రధాన వ్యక్తులను గుర్తించి, వారి నెట్‌వర్క్‌ను ఛేదించడంతో పాటు వినియోగదారులను కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు నిరంతర నిఘా,తనిఖీలు,అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.సైబర్ నేరాల నియంత్రణకు సమర్థవంతమైన వ్యూహంతో ముందుకు వెళ్లాలని,సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి, నేరాల వెనుక ఉన్న మొత్తం నెట్‌వర్క్‌ను ఛేదించేలా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, బ్యాంకులు ఆర్థిక సంస్థలతో సమన్వయం చేసుకుంటూ మోసపోయిన నగదును వీలైనంత త్వరగా ఫ్రీజ్ చేయించి బాధితులకు తిరిగి అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు,జంక్షన్లు,ప్రమాదకర మలుపుల వద్ద నిరంతర నిఘా, వాహన తనిఖీలు చేపట్టాలని,ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి,నిందితులకు శిక్ష పడే విధంగా కోర్టు కేసులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న ఛార్జ్‌షీట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేసి కోర్టు ల్లో దాఖలు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. నేరస్తులకు శిక్ష పడే లా పకడ్బందీ దర్యాప్తు, బలమైన ఆధారాల సేకరణ,సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.సమావేశంలో అడిషనల్ డీసీ పీ రామానుజం, ఏసీపీ రమణమూర్తి,సాంబరాజు,ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# గ్యాస్ బ్లాక్ దందాకు అడ్డూ అదుపూ లేదా?

**బోనకల్, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి) :** వినియోగదారులకు నమ్మబలికే మాటలు చెప్పి వారి గ్యాస్ పుస్తకాలను తీసుకోవడం.. మీకు అవసరమైనప్పుడు సిలిండర్ అందిస్తామని చెప్పి, సదరు వినియోగదారుల పుస్తకాల ద్వారా వారి ఫోన్ నెంబర్ తోనే గ్యాస్ సిలిండర్లు బుకింగ్ చేసి ఆ సిలిండర్లను అధిక ధరలకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. ఇదంతా జరిగేది ఎక్కడో అనుకుంటే పొరపాటే.. స్వయాన బోనకల్ మండల కేంద్రంలో జరుగుతున్న సంఘటన ఇది. ఓ వ్యక్తి అమాయకులను ఆసరాగా చేసుకుని నిరు పేద, సాధారణ వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వారి వ్యాపారం కొనసాగిస్తున్నారు. బోనకల్ మండల కేంద్రంలో కొందరు అక్రమంగా సిలిండర్లను విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల మౌనం పై మండల ప్రజల నుండి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే అవకాశం గా భావించిన దళారులు అమాయకులను ఆసరాగా చేసుకుని వారి వద్ద నుంచి గ్యాస్ పుస్తకాలు వసూలు చేసుకుని గ్యాస్ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒక్కో సిలిండర్‌ను రూ.1,500 నుంచి



రూ.1,600 వరకు అధిక ధరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారుల గ్యాస్ పుస్తకాలు ఇతరుల వద్ద ఉండటం, వారి అనుమతి తోనే బుకింగ్ జరుగుతోందా? లేక వారి వివరాలను దుర్వినియోగం చేస్తున్నారా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ జరపాల్సిన అవసరం ఉంది. గ్యాస్ బుకింగ్, డెలివరీ వివరాలను పరిశీలిస్తే అక్రమ బుకింగ్‌లు బయటపడే అవకాశం ఉందని కొందరు వినియోగదారులు అంటున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల విక్రయాలు జరుగుతున్నాయా? అనే కోణంలో



అధికారులు విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్యాస్ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాల్సిన అధికారులు బ్లాక్ లో గ్యాస్ అమ్మకాలు జరుపుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయకుండా మిన్నకుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్యాస్ పుస్తకాల సేకరణ, బుకింగ్ వివరాలు, అధిక ధరలకు జరుగుతున్న అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి, దళారులు చేస్తున్న గ్యాస్ సిలిండర్ అమ్మకాల బ్లాక్ దందాను అడ్డుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందిస్తారా లేదా గ్యాస్ అక్రమార్కులకు ఆసరాగా నిలుస్తారా చూడాలి.?

## పక్కదారి పడుతున్న పాలు, కోడిగుడ్లు

(మొదటి పేజీ తరువాయి...)

వడ్డిస్తుండటం అత్యంత విచారకరం, శోచనీయం.పసిపిల్లల నోరు కొడుతూ, వారి ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులపై, నిద్రమత్తులో ఉన్న సంబంధిత అధికారులపై ప్రజల నుండి తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యమైన సమస్యలు, వాస్తవాలు,కుళ్ళిన కోడిగుడ్ల సరఫరా

**పసిపిల్లల ప్రాణాలకు ముప్పు:**

అనేక అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించాల్సిన కోడిగుడ్లు కుళ్ళిపోయి,దుర్గంధం వెదజల్లుతూ దర్శనమిస్తున్నాయి. ఇలాంటి నిల్వ ఆహారాన్ని తినడం వల్ల పసిపిల్లలు డయేరియా,వాంతులు,కడుపునొప్పి వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

**పక్కదారి పడుతున్న పాలు, కోడిగుడ్లు:**

కేంద్రాలకు వచ్చే నాణ్యమైన కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు లబ్ధిదారులకు అరకొరగా మాత్రమే అందుతున్నాయి.సగానికి పైగా పౌష్టికాహారం బయటి మార్కెట్లకు, అక్రమార్కుల చేతుల్లోకి తరలిపోతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పర్యవేక్షణ కరువై... అధికారులు ఎక్కడ?**

అంగన్‌వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సిన ఐసీడీఎస్ సూపర్వైజర్లు,ప్రాజెక్టు అధికారులు క్షేత్రస్థాయికి రాకపోవడం వల్లనే ఈ నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమవ్వడం వల్ల కేంద్రాల నిర్వహణ పూర్తిగా ఆగమైపోతోంది.

**ఆగమైపోతున్న అంగన్‌వాడీ వ్యవస్థ:**

ప్రభుత్వం కోట్లాది రూపాయల బడ్జెట్ కేటాయిస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో సిబ్బంది స్వార్థం మరియు బాధ్యతారాహిత్యం వల్ల పథకం అసలు లక్ష్యం దెబ్బతింటోంది. పేద కుటుంబాల పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం కాగితాల్లో తప్ప ప్రత్యక్షంగా కనిపించడం లేదు.

**తక్షణ తనిఖీలు చేపట్టాలి:**

అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్నతాధికారులు తక్షణమే ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. నిల్వ ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించాలి.

**బాధ్యులపై కఠిన చర్యలు:**

కుళ్ళిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్న సప్లైయరలపై,ఆహారాన్ని పక్కదారి పట్టిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,ఆయాల పై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి,ఉద్యోగాల నుండి సస్పెండ్ చేయాలి.

**అధికారుల బాధ్యత నిర్ణయించాలి**

విధుల్లో నిర్లక్ష్యం వహించి,కేంద్రాలను సరిగ్గా పర్యవేక్షించని సీడీపీఓ,సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి,శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

**బయోమెట్రిక్, డిజిటల్ పర్యవేక్షణ:**

ప్రతిరోజూ కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్యకు అనుగుణంగా పాలు, కోడిగుడ్ల పంపిణీ పకడ్బందీగా అమలు చేయాలి.లేదంటే పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల వద్ద ధర్నా చేయాల్సి వస్తుందని అన్నారు.

## ప్రజాసేవకు గుర్తింపుగా డాక్టర్ నరేందర్ గౌడ్ కు గౌరవ డాక్టరేట్

(మొదటి పేజీ తరువాయి...)

సహాయంగా మందులు, ఆక్సిజన్, నిత్యావసర సరుకులు అందించిన సేవలను గుర్తించిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ 'హానరరీ డాక్టరేట్–2026' అవార్డును ఆయనకు ప్రదానం చేసింది.మందాది మల్లయ్య–పద్మ దంపతుల చిన్న కుమారుడైన నరేందర్ గౌడ్ చిన్నతనం నుంచే ప్రజలకు సేవ చేయాలనే తపనతో ముందుకు సాగారు. 15 ఏళ్ల వయస్సులో మధిరలోని తన బాబాయి బొల్లగాని వీరభద్రం దంపతుల సహకారంతో. మేనమామ బొల్లికొండ వెంకట నారాయణ సూచన మేరకు,విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. అనంతరం శీలం వెంకటరెడ్డి వద్ద శిష్యుడిగా కొనసాగుతూ, ప్రభుత్వ ఆయుర్వేద రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామాచార్యుల వద్ద కూడా శిక్షణ పొందారు. ఈ సమయంలో నిర్వహించిన అనేక ఆరోగ్య శిబిరాల్లో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించిన అనుభవం ఆయనలో ఆరోగ్య రంగంపై మరింత ఆసక్తిని పెంచింది.వైద్య రంగంలో సేవ చేయాలనే లక్ష్యంతో హెల్త్ సైన్స్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నరేందర్ గౌడ్ కొంతకాలం ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో పనిచేశారు. అనంతరం 2016లో స్వంతంగా మెడికల్ షాప్ తో పాటు ప్రాథమిక చికిత్సాలయాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి వైద్య సలహాలు, సేవలను అందిస్తూ వచ్చారు.

**కరోనా సమయంలో విస్తృత సేవలు**

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితుల్లో నరేందర్ గౌడ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలిచారు. తన వంతు సహాయంగా ఉచిత మందులు, ఆక్సిజన్, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ, అనేక మంది కరోనా బాధితులకు వైద్య సహాయం అందించారు. సుమారు 500 మంది కరోనా బాధితులకు తన సేవల ద్వారా సహాయం అందించినట్లు తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన పలు సంస్థలు గతంలో కూడా సత్కరించాయి. 2020లో 'సేవా రత్న', 2021లో 'వైద్య రత్న' అవార్డులను రవీంద్రభారతిలో ఆయన అందుకున్నారు. తాజాగా సామాజిక సేవ, ఆరోగ్య సేవలు, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ తదితర అంశాలపై పరిశీలన జరిపిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నరేందర్ గౌడ్ సేవలను గుర్తించి హానరరీ డాక్టరేట్–2026కు ఎంపిక చేసింది. ఢిల్లీలోని ఫరీదాబాద్ సెక్టార్–20లో గల ది క్యాసిల్ ఆర్ట్ థియేటర్లో జరిగిన కార్యక్రమంలో పీహెచ్ హెచ్ డీ ఎంబీఆర్ చైర్మన్ డాక్టర్ సీపీ యాదవ్ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. హానరబుల్ కరుణేష్ వర్మ, పీసీఎస్–2009, డిప్యూటీ జైలర్, జిల్లా జైలు ఘాజియాబాద్, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ గీతాంజలి శర్మ, యాంటీ డోపింగ్ అప్పీల్ ప్యానల్, భారత ప్రభుత్వం ప్రతినిధుల చేతుల మీదుగా నరేందర్ గౌడ్ ఈ గౌరవ డాక్టరేట్ ను స్వీకరించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ఉచిత వైద్య సేవలను కొనసాగిస్తూ, మరింత విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు నరేందర్ గౌడ్ తెలిపారు.



# మిస్ట్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో సర్ డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166 వ జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ చలసాని హరికృష్ణఆధ్వర్యంలో వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధినేత చలసాని సాంబ శివరావు హాజరై ,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మన దేశానికి నిర్మాణ రంగంలో అందించిన సేవలను కొనియాడారు. భారతదేశంలో నేడు ప్రముఖ బహుళార్థ సాగర్ ప్రాజెక్ట్ ఒకటైనదిగా దానిపేరే నాగార్జునసాగర్ డ్యాం గా పిలుస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టును రూపకల్పన చేయటం ద్వారా భారతదేశ భారతరత్న బిరుదు అంకితం చేసింది. భారతదేశానికే కాకుండా అనేక దేశాలు ప్రజలు ఆయన సేవలను వినియోగించుకున్నారని అన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా కళాశాలలో అభిరుచి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాజెక్ట్ ఎక్స్పో, పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి బోధనతో పాటు, ఆధునిక సాంకేతికతను అభివృద్ధి పరుచుకోవాలని అదే విధంగా సమాచార సాంకేతికత, అనేది వెన్నుముక లాంటిదని అన్నారు. సవాళ్లను అధిగమిస్తూ ఐటీని సరైన పద్ధతిలో ఉపయోగించుకుంటే మానవ జీవితం మరింత సుఖమయం అవుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి రామచంద్రారావు, సివిల్ విభాగాధిపతి కే రామకృష్ణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

## వ్యభిచార ముఠా నిర్వాహకుడిపై పీడీ యాక్ట్ ప్రయోగం

- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలను వ్యభిచారంలోకి దింపి ఆర్థిక లాభాలు పొందుతున్న బత్తుల బాలకృష్ణ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు.ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం,చిరుమర్రి గ్రామానికి చెందిన నిందితుడు బత్తుల బాలకృష్ణ, 30సం,,ఆర్థిక లాభాల కోసం జిల్లాలో వ్యభిచార గృహాలను నిర్వహిస్తూ,మహిళలను వ్యభిచారంలోకి తీసుకువచ్చే అసాంఘిక, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.నిందితుడు బాలకృష్ణపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో, అనైతిక రవాణా, వ్యభిచార నిరోధక చట్టం కింద కేసులు నమోదయ్యాయి.2026 జనవరి 6న విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం గాంధీచౌక్‌లోని ఓ లాడ్జిలోని గది ని పోలీసులు దాడి చేశారు.వ్యభిచార కార్యకలాపాల కోసం లాడ్జిలో గది పొందేందుకు అధిక మొత్తంలో డబ్బు చెల్లించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బాలకృష్ణ, మెరెడ్డి సత్యవతి, లాడ్జి మేనేజర్ అలకుంట్ల శ్రీకాంత్ తో కలిసి కుట్రపూరితంగా వ్యవహరించినట్లు తెలిపారు.కాకినాడ కు చెందిన మహిళను ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని వ్యభిచారంలోకి తీసుకువచ్చినట్లు, ఖమ్మంకు తరలించి లాడ్జి గదిలో ఉంచి,కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైంది.నిందితుడి నేర ప్రవర్తనను నిరోధించేందుకు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం,1986 (పీడీ యాక్ట్) సెక్షన్ 3(2) కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసి చంచల్‌గూడ సెంట్రల్ జైలు కు తరలించారు.

## పాఠశాల పిల్లలకు సర్పంచ్ పక్రుద్దీన్ చేతుల మీదిగా యూనిఫామ్ పంపిణి





**వేంసూరు సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఉచిత యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం, స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగామయి ఆదేశాల మేరకు, వేంసూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం డీ ఫకృద్దీన్ చేతు ల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల యూనిఫామ్స్ పంపిణీ చేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం డీ ఫకృద్దీన్ తో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అలవాలా పుల్లమ్మ నందికొల్లా మాధవి (టీచర్), మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ శుభసందర్భంగా, సర్పంచ్ ఫకృద్దీన్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ అందించడం ద్వారా పేద మరియు మధ్య తరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పథకం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని, తద్వారా పాఠశాలలకు హాజరు శాతం కూడా పెరుగుతుందని ఆయన నొక్కి చెప్పారు. విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మంచి పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని నిరంతరం ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పీ.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు



**పాలేరు ఆర్.సి సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి** కూసుమంచి కేజీబి.వి ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ కట్టా శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు ఉపాధ్యాయుల సమస్యల సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూసుమంచి కేజీబీవీని సందర్శించిన జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, ఉపాధ్యాయులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీఉపాధ్యాయులు, ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ వారి ఉద్యోగ పరిస్థితుల్లో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌తో ఆరోగ్య కార్డులు అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కేజీబీవీ లలో విద్యార్థుల సంరక్షణ, పాఠశాల నిర్వహణకు అనుగుణంగా ప్రత్యేకంగా కేర్‌టేకర్ పోస్టులు, వార్డెన్ పోస్టులు మంజూరు చేయాలని, సిబ్బందిపై అదనపు పనిభారం తగ్గించాలని కోరారు. కేజీబీవీ ఉద్యోగులకు సర్వీస్‌కు సంబంధించిన స్పష్టమైన నిబంధనలు, బదిలీలు, సెలవులు, వేతనాలు, ఇతర ఉద్యోగప్రయోజనాల్లో సముచిత న్యాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు నిరంతరం పోరాటం చేస్తోందని, ఇప్పటివరకు సాధించిన అనేక సమస్యల పరిష్కారాలు పి ఆర్ టి యు ద్వారా, మన ఎమ్మెల్సీశ్రీ పాల్ రెడ్డి కృషితో సాధించామని కట్టా శేఖర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను సంబంధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి. రత్నకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు టి. చంద్రశేఖర్, కూసుమంచి మండల అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు.

## మన ఊరు ..మన అంగన్వాడి.. మన బాధ్యత

- ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి

**చింతకాని సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)** మన ఊరు, మన అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి చేయటం మన బాధ్యత అని చింతకాని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు ,బాలింతలకు అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు.పోషకాహార మాసోత్సవాలలో భాగంగా చింతకాని మండల పరిధిలోని నేరెడ 1 అంగన్వాడి కేంద్రంలో టీచర్లు వెంకమ్మ, సరోజిని ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మహోత్సవం కార్యక్రమంలో సూపర్వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంక్షేమమే లక్ష్యంగా ఐసిడిఎస్ పనిచేస్తుందని,గర్భిణిగా గుర్తించిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో పేరును నమోదు చేసుకుని, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని, టీచర్లు చెప్పిన విధంగా ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలను తీసుకోవడం, వారిచ్చే సూచనలు, సలహాలు పాటించడం ద్వారా రక్తహీనత సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇంటి వద్దనే తయారు చేసుకునే విధానాన్ని తెలియజేశారు. అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యులు నేరడ గ్రామ సర్పంచ్ నేతాజీ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు చాలా బాగా ఉన్నాయని ,అందువలన ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు కావాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని టీచర్లు స్వయంగా తయారు చేసి ,ప్రదర్శించి చూపించిన విధంగా తల్లులు తయారు చేసుకుని తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు.అనంతరం పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్తయ్య, ఏ.ఎన్.ఎం లక్ష్మి , గ్రామ కార్యదర్శి అర్జున్, వార్డు మెంబర్ వెంకటేష్, ఆయా భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలతో సాగర్ జలాలు విడుదల

- హర్షం వ్యక్తం చేసిన బోనకల్ మండల రైతాంగం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్





**బోనకల్, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నాగార్జునసాగర్ నుంచి జలాలను విడుదల చేశారు. బీబీసీ కాలువ ద్వారా సాగర్ నీరు మంగళవారం బోనకల్ మండలాలకు చేరింది. వర్షాభావంతో ఎండిపోతున్న పంటలకు సాగర్ నీరు త్రాగు నీరు,చెరువు లు కుంటలు నీటి కల సంతరించుకున్నాయి. చెరువులు నింపడంతో రైతులకు ఊరట లభించింది. నీటి విడుదలతో పంట కు ప్రాణం పోసినట్టు అయిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సాగునీరు అందడంతో పంటలను కాపాడుకునే అవకాశం ఏర్పడిందని రైతులు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ... ఈ యల్నీనో ప్రభావం ఉన్న ముందు చూపుతో ప్రజా ప్రభుత్వం సాగు నీరు, త్రాగు నీరు విడుదల చెయ్యడం జరిగిందనీ అన్నారు. గ్రామాల్లోని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని కోరారు. బోనకల్ మండల రైతాంగం బట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లల మర్రి నాగేశ్వరావు , రావినూతల సర్పంచ్ భూక్య బద్రు నాయక్ , చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ యార్రం శెట్టి సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు కందుల పాపారావు గూడా నరసయ్య శాస్త్రి, గుగులోతు వేణు పాల్గొన్నారు.

## గణపతి మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలి



**కారేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి :** గణపతి మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు , ఎంపీడీవోబి పద్మ, ఎస్సై బైరు గోపి అన్నారు. సింగరేణి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీల సర్పంచులతో గణపతి మండపాల వద్ద తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, భద్రతా చర్యలు , పాటించాల్సిన సూచనలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ గణపతి మండపాల వద్ద విద్యుత్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, మండపాల వద్ద కమిటీ వాళ్లు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలి, మండపాల వద్ద అశ్లీల చిత్రాలు, నృత్యాలు ప్రదర్శించవద్దని,ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నవరాత్రుల ను జరుపుకోవాలని, ముందస్తు జాగ్రత్తల కోసం నిర్వాహకుల కోసం అందరూ సహకరించాలని వారు కోరారు. సమావేశంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, , ఎలక్ట్రికల్ ఏఈ లు జి. శ్రీశైలం, వెంకన్న , సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ , వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## కరువు పరిస్థితుల నుండి రైతును కాపాడాలి

- **నిషేధిత జాబితాలో పేదలభూములకు విముక్తి కల్పించాలి**
- **ఎరువుల యాపులతో రైతుకి కష్టాలు**
- **బొంతు రాంబాబు**

**కారేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి :** రాష్ట్రంలోఎల్ నినో ప్రభావంతో వచ్చిన కరువు పరిస్థితులతో రైతు సాగు సాగటం లేదని కరువు నుండి రైతును ఆదుకోవటానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. రైతు సంఘం సింగరేణి మండలకమిటీ సమావేశం మంగళవారం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ తీవ్ర నీటి ఎద్దటితో చెరువునిండక పోవటంతో పోలాలు బీడు బా రాయన్నారు. కరువు పరిస్థితులలో రైతలనుఆదుకోవల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందన్నారు. ఎకరాకు రూ.20 వేల పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణి, కామేపల్లి మండలాల రైతులు వర్షాధార చెరువులే తప్ప ఎలాంటి సాగు వనరులులేవన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇస్తామని పాలకులు ఊరిస్తున్నారు తప్ప నీళ్లురప్పించటానికి నిధులు కెటాయింపులు జరపటం లేదన్నారు. వెంటనే నిధులు కెటాయించి సింగరేణి, కామేపల్లి మండలాల సాగు నీటి సమస్యను తీర్చాలన్నారు. ఏజన్సీమండలాలలో గిరిజన,గిరిజనేతర పేద రైతులు భూములున్నా పట్టాలుకాని వారు 30శాతం మంది ఉన్నారన్నారు. వీరికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సాయం అందకపోగా ఎరువులు తెచ్చుకోవటానికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూరియా, ఇతర ఎరువులకోసం సుబాబుల్, జామాయిల్ వేసిన రైతులను బ్రతిమిలాడుకోవల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎరువుల యాప్ తో రైతులను ఇబ్బందులకు గురి చేయటమే తప్ప ప్రభుత్వానికి అదనంగా వచ్చిన ప్రయోజనం ఏమిటో అర్ధం కావటం లేదన్నారు. సింగరేణి మండలంలో రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం, మాణిక్యారం, కోమట్లగూడెం, ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామాలలో పేద రైతుల భూములు నిషేధిత జాబితాలో చోటుచేసుకొని ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిషేధిత జాబితా భూములున్న రైతులకు బ్యాంకు రుణాల దగ్గర నుండి అవసరానికి అమ్మటానికి వీలు లేని పరిస్థితి ఉందన్నారు. చట్ట సభలలో నిషేధిత భూములపై ఆరోపణలు, ప్రత్యారోపణలు తప్ప ప్రజల సమస్యలపై చర్చించే తీరిక లేకుండా పోయిందన్నారు. రైతాంగ సమస్యలపై దశలవారి ఉద్యమాలు నిర్వహించనున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలోరైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి కృష్ణ, ఇంజం నాగభూషణం, మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు పాపినేని నాగేశ్వరరావు, కరపటి సీతారాములు, ఎస్.కె.సైదులు, పిప్పాల కృష్ణ, బారు నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ పరిరక్షణకు విద్యార్థులు ఉద్యమించాలి

- **ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా**



**బోనకల్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా పిలుపునిచ్చారు. మంగళవారం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడంతో పాటు కేంద్ర బడ్జెట్ లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న విద్యా వ్యయం, పరీక్షల లీకేజీలు, ఉద్యోగాల కొరతతో విద్యార్థులు, నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు పథకం అమలు కాకపోవడం విచారకరమన్నారు. నిర్మాణంలో ఉన్న బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు సెప్టెంబర్ 18, 19 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 27వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**నూతన కౌన్సిల్ ఎన్నిక....**

అనంతరం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏఐఎస్ఎఫ్ నూతన కౌన్సిల్‌ను 21 మంది విద్యార్థులతో ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షుడిగా జె. ఉపేంద్ర, కార్యదర్శిగా ఏ. నాగచైతన్య, ఉపాధ్యక్షులుగా ఎం. పల్లవి, హేమంత్, సహాయ కార్యదర్శులుగా సాయికుమార్, జ్యోతిర్మయి ఎన్నికయ్యారు. మరో 14 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మధిర డివిజన్ నాయకులు ఎస్కే కాశీం, బాజీ, బోనకల్ మండల నాయకులు సుధాకర్, వెంకట్‌తో పాటు కళాశాల విద్యార్థులు సంతోష్, గౌతమ్, బాల ప్రశాంత్, రాజేశ్వరి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## భూమి.. భుక్తి.. వెట్టిచాకిరి విముక్తి కోసం మహోన్నత పోరాటం

- **సాయుధ పోరాటంలో బ్రాహ్మణపల్లి చారిత్రక కేంద్రం**
- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏనుగు గాంధీ**



**బోనకల్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి చారిత్రక పాత్ర పోషించిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏనుగు గాంధీ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల్లోని అమరులు కొంగర అప్పయ్య, నల్లమల్ల సత్యం స్థూపాల వద్ద సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా సాయుధ పోరాట యోధుడు, సీపీఐ సీనియర్ నాయకుడు పారుపల్లి రాఘవులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... అగ్రనాయకులు నడయాడిన బ్రాహ్మణపల్లి ఉద్యమానికి నాయకులు, కార్యకర్తలను అందించిన కేంద్రంగా నిలిచిందన్నారు. రావెళ్ల జానకిరామయ్య వద్ద శిక్షణ పొందిన గాదె మాధవరెడ్డి, పారుపల్లి పుల్లయ్యలు బ్రాహ్మణపల్లిని కేంద్రంగా చేసుకుని పరిసర గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. గ్రామ ప్రజలు దళ సభ్యులకు ఆశ్రయం, ఆహారం అందిస్తూ ఉద్యమానికి అండగా నిలిచారని, అందుకే బ్రాహ్మణపల్లికి “ప్రతి కుటుంబంలో ఒక యోధుడు” అనే గుర్తింపు వచ్చిందన్నారు.1948లో కలకోటలో జరిగిన దాడిలో గాదె మాధవరెడ్డి అమరుడయ్యారని, ఆయన త్యాగం నేటికీ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తోందని గాంధీ అన్నారు. పారుపల్లి పుల్లయ్య మధిరతో పాటు ఇల్లందు, కొత్తగూడెం, బూర్గంపహాడ్, భద్రాచలం ప్రాంతాల్లో ఉద్యమాన్ని విస్తరించేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. చండ్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య తదితర అగ్రనాయకులు బ్రాహ్మణపల్లిలో బస చేసి సమావేశాలు నిర్వహించారని తెలిపారు. నాటి యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఏలూరి రమేష్, సిపిఐ నాయకులు పారుపల్లి నరసింహారావు, గుడిద కృష్ణ, మడుపల్లి వెంకటేశ్వర్లు, చావా నాగయ్య, కొంగర కృష్ణయ్య, వంగల హనుమంతరావు, రావుల వీరాస్వామి, ఏనుగు రామకృష్ణ, చావా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి

- **ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్**



**కారేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి :** అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నాలుగవ జాతీయ మహాసభల సందర్భంగా ఈనెల 28న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు బహిరంగ సభను, 29,30 తేదీలలో ఖమ్మంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపునిచ్చారు .సింగరేణి మండలం పేరుపల్లి లో మంగళవారం ప్రచారం నిర్వహించి, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం , పంటలకు గిట్టుబాటు ధర , కనీస వేతన చట్టం అమలు , రైతు వ్యతిరేక చట్టం రద్దు కోసం జరిగే పోరాటానికి మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ,అల్లం గురువయ్య, నాగేశ్వరరావు ,కోటేశ్వరరావు, పద్మ ,సుగుణ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో శాశ్వత పరిష్కారం చేపడతాం

- **మండల విద్యాశాఖ అధికారి జయరాజు**

**కారేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో వర్షపు నీటితో చెరువును తలపిస్తున్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఎంఈఓ డి.జయరాజు పరిశీలించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాఠశాల,అంగన్వాడీ కేంద్రాల ఆవరణలో నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు,సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల,అంగన్వాడీ కేంద్రం వద్ద ఉన్న లోతట్టు ప్రాంతాన్ని మట్టితో నింపి, భవిష్యత్తులో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపడతామని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాల ఆవరణలో అంటు రోగాలు వ్యాప్తి చెందకుండా మందు పిచికారి చేయించారు.వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు,క్రిమికీటకాలు వృద్ధి చెంది అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హామీ ఇచ్చారు.



# మిషన్ వాక్ పౌండేషన్ సేవకు అభినందనలు

- **మిషన్ వాక్ ఫౌండేషన్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**కారేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** మారుమూల తండాల్లోని ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో మిషన్ వాక్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలకు అభినందనీయమని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. హైదరాబాద్‌లోని మిషన్ వాక్ ఫౌండేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించి, సింగరేణి మండలం కొత్త తండా గ్రామ నివాసి ఫౌండర్ డాక్టర్ బాదావత్ రవితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మిషన్ వాక్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను డాక్టర్ బాదావత్ రవి వివరించారు. గ్రామ సేవా యాత్రలో భాగంగా మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో పర్యటిస్తూ వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఫిజియోథెరపీ సేవలతో పాటు బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం బాధితులకు అవసరమైన పునరావాస సేవలు, వైద్య అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని మారుమూల తండా నుంచి వచ్చిన డాక్టర్ బాదావత్




రవి పేదలు, గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలను చూసి రేగా కాంతారావు అభినందించారు. సాధారణంగా పట్టణ ప్రాంతాలకే పరిమితమయ్యే వైద్య, పునరావాస సేవలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమన్నారు.ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం వంటి సమస్యలతో బాధపడుతున్న వారు సకాలంలో సరైన వైద్య మార్గదర్శకత్వం, ఫిజియోథెరపీ పొందడం ఎంతో ముఖ్యమని, అలాంటి వారికి మిషన్ వాక్ అండగా నిలవడం మంచి పరిణామమని రేగా కాంతారావు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య సేవలకు దూరమయ్యే పేద కుటుంబాలకు ఇలాంటి సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.మిషన్ వాక్ చేపడుతున్న గ్రామ సేవా యాత్రను మరింత విస్తృతం చేసి, ఎక్కువ గ్రామాలు, గిరిజన తండాలకు సేవలు చేరేలా కృషి చేయాలని రేగా కాంతారావు ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్యం, పునరావాసం, సంక్షేమం కోసం సంస్థ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

**రేగా కాంతారావుకు సన్మానం...**

మిషన్ వాక్ ఫౌండేషన్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును ఫౌండర్ డాక్టర్ బాదావత్ రవి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మిషన్ వాక్ సేవా కార్యక్రమాలను అభినందించిన రేగా కాంతారావుకు డాక్టర్ రవి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హాజ్రా, పీకే సింగ్, షేర్ ఖాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య, ఫిజియోథెరపీ, పునరావాస సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా మిషన్ వాక్ ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

## డిజిటల్ పంట సర్వేను క్షేత్ర స్థాయిలో వాలంటీర్లు పారదర్శకంగా నిర్వహించాలి

- **మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో ప్రతి రెవెన్యూ గ్రామంలో డిజిటల్ పంట సర్వే ను ప్రైవేట్ వాలంటీర్ల ద్వారా వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది.ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతులు ఈ వానాకాలం సీజన్ లో వేసిన వివిధ పంటలు, పంట రకాలు మరియు సాగునీటి వసతుల వివరాలను ప్రతి సర్వే నంబర్ వారీగా క్షేత్రస్థాయిలో వాలంటీర్ల ద్వారా నమోదు చేయబడుతుంది.వాలంటీర్లు నమోదు చేసిన డిజిటల్ పంట సర్వే వివరాలు ఎప్పటికప్పుడు రైతుల మొబైల్ కు సందేశం రూపంలో పంపబడుతుంది. రైతులు వారి మొబైల్ ఫోన్‌కు వచ్చిన పంట సర్వే సందేశాలను సరిచూసుకొని, ఏమైనా పొరపాటులు ఉంటే మూడు రోజుల వ్యవదిలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించి సరిచేయించుకోగలరని మండల వ్యవసాయ అధికారి సాయి శివ తెలిపారు.

## సెప్టెంబర్ 17న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** సెప్టెంబర్ 17న ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు,వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 17న గిరిజన తండాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలి

- **డా. బాణోత్ చంద్రావతి**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గిరిజనులకు 10% ఎస్టీ రిజర్వేషన్ పెంపును కేసీఆర్ ప్రకటించి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, సెప్టెంబర్ 17న ప్రతి గిరిజన తండాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయాలని వైరా మాజీ ఎమ్మెల్యే డా. బాణోత్ చంద్రావతి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఖమ్మంలో గిరిజన నాయకులతో కలసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. బాణోత్ చంద్రావతి మాట్లాడుతూ చారిత్రాత్మక నిర్ణయాలు గిరిజనుల దశాబ్దాల ఆకాంక్షను నెరవేరుస్తూ ఎస్టీ రిజర్వేషన్‌ను 6% నుండి 10%కి పెంచడం, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన, రాజకీయ ప్రాతినిధ్యం మరియు ఆత్మగౌరవాన్ని కల్పించడం కేసీఆర్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు,ఉద్యోగాలు, విద్య, పోడు భూములు,తండాల అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఈ సందర్భంగా ఆమె ఎత్తిచూపారు.ఈ ప్రెస్ మీట్ లో భగత్‌వీడు తండా సర్పంచ్ వసంత, బదావత్ అనుషా,గాయిగోళ్లపల్లి బుగ్గోత్ మాధవి,మంగల్ తండా బాణోత్ దిక్షం నాయక్, గుర్రావత్ తండా జర్పులా బాలాజీ, బోడా మంచా తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు కార్పొరేట్ వైద్యమే ప్రభుత్వ ధ్యేయం

- **మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**
- **విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు**





**మధిర ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల తీరును మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాల మేరకు మధిరలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ముందస్తు సమాచారం లేకుండా ఆమె ఆసుపత్రికి రావడంతో సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు.తనిఖీల్లో భాగంగా చైర్ పర్సన్ నేరుగా వివిధ వార్డులకు వెళ్లి రోగులను పలకరించారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, డాక్టర్ల పని తీరు,మందుల పంపిణీ తీరుపై ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న భోజన వసతుల నాణ్యతను స్వయంగా పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ముఖ్యంగా పీడియాట్రిక్ (చిన్నపిల్లల) వార్డును సందర్శించి, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.అనంతరం ఆసుపత్రి రికార్డులు, సిబ్బంది హాజరుపట్టికను క్షుణ్ణంగా పరిశీలించారు. విధులకు గైర్హాజరైన వారి వివరాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.వైద్యులు, సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. విధుల్లో ఎవరి నిర్లక్ష్యాన్ని లేదా అలసత్వాన్ని సహించేది లేదని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శామ్యూల్ పాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిరియాల వెంకట రమణ గుప్త,వైస్ చైర్మన్ కోన ధని కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ రమణ నాయక్,నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, అద్దంకి మంజీరా, దోర్నాల వెంకట రవి తదితరులు ఉన్నారు.

## మంగాపురం మేజర్ కాలువను పరిశీలించిన సీఈ వాసంతి

- **16,17 బ్రాంచికి 800 క్యూసెకులు**
- **మంగాపురం మేజర్ కు 450 సరఫరా కు ఆదేశాలు**



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :** నేలకొండపల్లి మండలం లోని మంగాపురం మేజర్ కాలువ ను నీటిపారుదల శాఖ సీఈ వాసంతి పరిశీలించారు. నేలకొండపల్లి ' మండలం–లోని మంగాపురం మేజర్ కు నీరు రావటం లేదని...గ్రామానికి చెందిన ధీరావత్ రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో రైతులు మంగళవారం సీఈ కి ఫిర్యాదు చేశారు. స్పందించిన సీఈ వెంటనే మంగాపురం–19 మేజర్ ను పరిశీలనకు వచ్చారు. కాలువ నీటి సరఫరా ను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...మంగాపురం మేజర్ కు 450, నందిగామ బ్రాంచి 16, 17 .కెనాల్ కు 800 క్యూసెకుల నీటిని వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు.కలూరు ఎస్.ఈ. శ్రీకాంత్..నేలకొండపల్లి డీఈఈ పొట్టయ్య, ఏఈలు మనోజ్ఞ, నరేష్, రుత్విన్రెడ్డి, మధీనా, పద్మరాజు, దీక్షిత పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- **రూ.41,500 జరిమానా విధించిన న్యాయస్థానం**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడు మరుపల్లి రాంబాబు కు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.41,500 జరిమానా విధిస్తూ మొదటి అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు, ఖమ్మం న్యాయమూర్తి శివ రంజని తీర్పు చెప్పారు. ఖమ్మం వన్ టౌన్ లో క్రైమ్ నంబర్ 19/2024, సెక్షన్లు 307,294(b), 324, 506 ఐపీసీ కింద ఖమ్మం చెరువు బజార్ చెందిన మరుపల్లి రాంబాబు 35 సం,,పై నమోదు అయిన కేసులో దర్యాప్తు అనంతరం పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది.కేసు దర్యాప్తు అధికారులు ఎస్సై కె .వెంకటేష్,ఎస్సై యయాతిరాజ్ ,ఆధ్వర్యంలో దర్యాప్తు పూర్తిచేశారు. కేసు విచారణలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాపని స్వప్న న్యాయస్థానంలో వాదనలు వినిపించారు.కేసులో నిందితుడికి శిక్ష పడేలా సహకరించిన బ్రీఫింగ్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, పోలీసు అధికారులు, కోర్టు లైజన్ సిబ్బంది, ప్రాసిక్యూషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఒక్క ఓటు కూడ మిస్ కావద్దు...!



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:**ఒక్క ఓటు కూడ మిస్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్ హియరింగ్ పై ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలలో వివిధ అంశాలలో తప్పులను సరిదిద్దేందుకు మొత్తం 2014 మంది మందికి నోటీసులు జారీ చేశారు. వారి కోసం ప్రత్యేక అధికారులు హియరింగ్ నిర్వహించారు. వారిలో 1.071 మంది డాక్యూమెంట్ ను అందించారు. ఇంకా 954 మంది డాక్యూమెంట్స్ ఇవ్వాల్సి ఉంది. కావునా వీరికి మరో మారు సమాచారం ను అందించి వెంటనే అవసరమైన డాక్యూమెంట్స్ ఇవ్వాలని నోటీసులు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏ ఒక్కరి ఓటు కూడ తొలిగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డాక్యూమెంట్స్ ఇవ్వని ఓటర్లు వెంటనే పత్రాలు అందించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మంగాపురం మేజర్ కు నీటి విడుదల చేయాలని ఆందోళన



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:**మంగాపురం మేజర్ కు నీటిని విడుదల చేయాలని రైతులు ఆందోళన నిర్వహించారు. మంగళవారం రైతులు మేజర్ కాలువ లోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇరిగేషన్ సీఈ వాసంతి ని ఖమ్మం లో కలిసి వినతి ప్రతం ను అందించారు. ఈ సందర్భంగా చెరువుమాదారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడారు... మంగాపురం తండా కాలువ కు నీటి చుక్క రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 500 క్యూసెకుల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఇరిగేషన్ అధికారులు కనీసం కాలువ వైపు కూడ తొంగి చూడటం లేదని అగ్రహాం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు భూక్యా గోబ్రియా. నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాపర్తి నగర్ లో గణేష్ నవరాత్రులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాల నుండి ఖమ్మం రాపర్తి నగర్లో గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణపతి పూజకు శెట్టి రంగారావు– సత్యవతి,జవ్వాజి శ్రీనివాసరావు – ఉమారాణి, శ్రీకాంత్ రెడ్డి దంపతులు, గరికపాటి ప్రసాద్ – రజని, జనార్ధన్ దంపతులు పీటల మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాళ్లూరి సోమయ్య, ఆకుతోట ఉపేందర్,నాంపల్లి శంకరయ్య, వెంకటనారాయణ, చిలకా కోటయ్య, నాగరాజు, ఎస్ వి చారి, భావు సింగ్ , రాపర్తి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో గణపతిని పూజించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే

- చరిత్రను వక్రీకరించి జాతీయవాదుల త్యాగాలను మరుగునపెట్టే కుట్రలను బీజేపీ సహించదు
- సీనియర్ బిజెపి నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**మధిరప్రజా జ్యోతి** తెలంగాణ చరిత్రలో ఒక మరుపురాని, మరుగునపరచలేని చారిత్రక ఘట్టమని, ఆ రోజు నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియ న్ లోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని తెలంగాణ విమోచన దినోత్సవంగా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు.మధిరలో నిర్వహించిన ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ–హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి వేర్వేరని స్పష్టం చేశారు.1948 సెప్టెంబర్ 17న నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్ లో భాగమైందని, ఆ చారిత్రక ఘట్టాన్ని విలీన దినం ప్రజా పాలన దినం వంటి పేర్లతో పలుచన చేయడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు. ఓటు బ్యాంకు కోసం చరిత్రను వక్రీకరించడం మానుకోవాలికాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నాటి జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను పక్కన పెట్టి సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని శ్రీధర్ రెడ్డి విమర్శించారు.పేరు మార్చినంత మాత్రాన చరిత్ర మారదు. తెలంగాణ ప్రజల రక్తంతో రాసిన విమోచన చరిత్రను ఏ రాజకీయ పార్టీకి నచ్చినట్లు మార్చే హక్కు లేదు" అని అన్నారు.సాయుధ పోరాటాన్ని విమోచన ఉద్యమంగా చూపడం సరికాదురెండింటి లక్ష్యాలు వేరు తెలంగాణ సాయుధ పోరాటంలో సెప్టెంబర్ 17 విమోచన ఘట్టానికి మొత్తం కీర్తిని ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టబెట్టడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనన్నారు.సెప్టెంబర్ 17, 1948తో నిజాం పాలన అంతమయినప్పటికీ కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ఆ తరువాత కూడా కొనసాగి 1951 అక్టోబర్ లో విరమించబడిందని గుర్తుచేశారు. 1951 ఫిబ్రవరి 9న సిపిఐ ప్రతినిధులు మాస్కోలో సోవియట్ నాయకత్వంతో, స్టాలిన్ తో చర్చలు జరిపిన చారిత్రక అంశాన్ని కూడా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.పరకాల, భైరాన్ పల్లి వీరగాథలను పాఠ్యాంశాల్లో చేర్చాలి నిజాం, రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, సామాన్య ప్రజల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు.పరకాల, భైరాన్ పల్లి వంటి వీరగాథలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలని, వాటిని పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా చేర్చాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ డిమాండ్లు....**

1. సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం గా నిర్వహించాలి.
2. హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలను వేర్వేరుగా పాఠ్యాంశాల్లో చేర్చాలి.
3. పరకాల,భైరాన్ పల్లి తదితర చారిత్రక ఘటనలను నేటి తరానికి తెలియజేయాలి.
4. నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదుల త్యాగాలను అధికారికంగా స్మరించాలి.
5. సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం మానుకోవాలి.

తెలంగాణ విమోచన చరిత్ర ఎవరి సొత్తూ కాదు. అది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ చరిత్ర. సెప్టెంబర్ 17ను మరుగునపరచాలని కాంగ్రెస్ చూసినా, చరిత్రను తమ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చాలని కమ్యూనిస్టులు చూసినా బీజేపీ చూస్తూ ఊరుకోదు. చరిత్రను చరిత్రగానే చెప్పాలి.రాజకీయ రంగులు పులమకూడదు. సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే అని కొండపల్లి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షన పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్,జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరావు, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్, కేవీ తదితరులు పాల్గొన్నారు.

## సుపోషిత బాలికలే.. రేపటి శక్తివంతమైన మహిళలు

- పేరువంచ సెక్టార్ పర్యవేక్షకురాలు భవాని



**కల్లూరు, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి :** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పేరువంచ సెక్టార్ పరిధిలోని టీ వీ ఆర్ క్రాస్ రోడ్, శ్రీరాంపురం అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టార్ పర్యవేక్షకురాలు భవాని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సుపోషిత బాలికలే భవిష్యత్తులో శక్తివంతమైన మహిళలుగా ఎదుగుతారఅని అన్నారు. గర్భిణులు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు గర్భిణులు బాలింతలకు అందిస్తున్న వేడి వంటకాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు, ఖమ్మం పాటి రాణి, తాళ్ల లిల్లీ జానీ, ఆశా కార్యకర్త సునీత, గ్రామస్తులు తల్లులు పాల్గొన్నారు.

## మంచితనానికి మారుపేరుగా విజయ్

- రూ.52 వేల నగదు తిరిగి ఇచ్చిన ఆపరేటర్ విజయ్‌ను అభినందించిన కమిషనర్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ విజయ్‌ను ఖమ్మం రూరల్ ఏదూలాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మంగళవారం అభినందించారు.వివరాల్లోకి వెళితే.. ఏదులాపురం మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బుద్ధి విజయ్ కుమార్ బ్యాంకు ఖాతాలోకి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆకుల లక్ష్మి పొరపాటున రూ.52,000 జమ చేశారు. ఈ విషయం తెలుసుకున్న విజయ్ వెంటనే స్పందించి, నగదు తన ఖాతాలోకి పొరపాటున జమ అయినట్లు గుర్తించి, సంబంధిత వ్యక్తిని సంప్రదించారు. అనంతరం రూ.52,000 మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా తిరిగి పంపించి తన నిజాయితీని చాటుకున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, తోటి సిబ్బంది వినయ్, రాజేశ్వరి, కృష్ణవేణి, సంధ్య విజయ్‌ను అభినందించారు. ప్రజల్లో విశ్వాసం పెంచేలా నిజాయితీగా వ్యవహరించిన విజయ్‌ను ఈ సందర్భంగా కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి :** మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరా ను నిలిపివేయనునట్లు విద్యుత్ శాఖ ఏఈ రవి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువు మాదారం సబ్స్టేషన్ పరిధిలో చెరువు మాదారం , రాజారాంపేట, అజయ్ తండా, బైరంపల్లి, నాచేపల్లి, గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య ఉన్నందున సబ్ స్టేషన్ లో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాము ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరపర ను నిలిపినట్లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



# మానవత్వాన్ని చాటుకున్న కిరణ్ రామిరెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలు





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**

ప్రస్తుత సమాజంలో పుట్టినరోజు వేడుకలు హంగు ఆర్భాటాలతో మితిమీరిన ఖర్చులతో స్థాయికి మించి జరుపుకునే రోజులు ఖర్చుకి వెనకాడకుండా తమ హోదాను స్థాయిని సమాజానికి చూపించే రోజు లు కానీ ఎలాంటి అంగు ఆర్భాటాలు లేకుండా తన కుమారుడి మొదటి పుట్ టినరోజు వేడుకలను సేవాస్ఫూర్తితో నిర్వహించిన ఆదర్శసీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గూడూరు సత్యనారాయణ రెడ్డి రాజేశ్వరి ల ము ద్దుల కుమారుడు చిరంజీవి గూడూరు కిరణ్ రామిరెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలను హంగులకు ఆర్భాటాలకు దూరంగా మధిర లోని ఆర్కే అనాథాశ్రమంలోని మంగళ వారం అనాధలు అభాగ్యులు మరియు వృద్ధులతో కలిసి జరుపుకోవడం ద్వారా సత్యనారాయ ణ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. తన కుమారుడి మొదటి పుట్టినరోజు సందర్భంగా అనాథాశ్రమంలోవృద్ధు లకు అన్నదానం, పండ్లు, స్వీట్లు అందించారు.ఈ సందర్భంగా వారితో కేక్ కట్ చేసి, పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు అయనను కొనియాడారు. ఈ సందర్భంగా గూడూరు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ హంగు ఆర్భాటం కంటే ఆప్యాయతే గొప్పదనీ తన కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలకు సేవా స్ఫూర్తితో వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని సమాజానికి ఉన్నదానిలోనే సేవ చేయడానికి తాను ఎప్పుడు ముందుంటానని భవిష్యత్తులో కూడా నా కుమారుడు పుట్టినరోజున మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు జంగ గురునాథరెడ్డి ఆర్కే ఫౌండేషన్ అధినేత దోర్నాల రామకృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి మువ్వా



**సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)** గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ,వార్డు ప్రజలతో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు జరుపుకునే గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఈ నవరాత్రులు జాగ్రత్తలు పాటించి, భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకోవాలని, నిమజ్జనం రోజు ప్రతి ఒక్కరూ నియమ, నిబంధనలు పాటిస్తూ,ఎక్కడ తొందరపడకుండా, పరస్పర అంగీకారంతో నిమజ్జనం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు )భక్తులు వార్డు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)** ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని భక్తి , శ్రద్ధలతో సంస్కృతి ,సాంప్రదాయాన్ని పాటిస్తూ జరుపుకున్నారు. ఉదయం తల స్నానం ఆచరించి, ఇంటిని మంగళ తోరణాలతో, అలంకరించి, మట్టితో వినాయకుని ప్రతిమలు తయారు చేసి , నేరేడు ,మారేడు, మామిడి, ఉత్తరేణి ఇతర పుష్పాలు, ఆకులు (పత్రి ) స్వయంగా సేకరించి పూజా మందిరాన్ని పత్రి ,పువ్వులు, తోరణాలతో సుందరంగా ,ఆకర్షణీయంగా తయారుచేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకఉత్పత్తి ,చంద్రగ్రహణ దోషము నివారణ కథను చదువుతూ కుటుంబ సభ్యులు పత్రిని విఘ్నేశ్వరుని పాదాల ముందు ఉంచి,నమస్కరించి సకల విఘ్నములు తొలగి ప్రజలందరూ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురా రోగ్యాలతో ఉండాలని గణనాథుని ప్రార్థించారు. ఉండ్రాళ్ళు, కుడుములు, పూర్ణాలు పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. మన పూర్వీకుల ఆచార వ్యవహారాలు వెనక సైన్స్ దాగి ఉన్నదని, వివిధ రకాల ఆకులు ,కాయలు, పుష్పాలు సేకరించి పూజ చేయడం వలన కొన్ని రకాల వ్యాధులు దూరం అవుతాయని నమ్మకం. కొన్ని పచ్చని ఆకులు, కొమ్మలు ,చెట్ల ద్వారా వచ్చే సువాసన , తాకడము వలన ఆరోగ్యంగా ఉంటామని భావిస్తారు. అనంతరం మంగళహారతులు ఇచ్చి , వినాయకుని పాదాల వద్ద అక్షింతల ఉంచి కుటుంబ సభ్యులందరూ అక్షింతలు వేసుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించి ఘనంగా జరుపుకున్నారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

- **ఆటపాటలతో అలరించిన చిన్నారులు**





**సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి )**పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లో గల నారాయణ స్కూల్ లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆటపాటలతో నృత్యాలతో దైవభక్తిని చాటుకున్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ఉత్సాహంగా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఏజీఎం రామ్ కి విద్యార్థులు, ఉపాధ్యాయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పిల్లలు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు.ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి గారు మాట్లాడుతూ, మన పండుగలు ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత, సంతోషం, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. పండుగల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి, వారు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణం భక్తి, ఆనందంతో నిండిపోయింది. విద్యార్థుల ఉత్సాహభరితమైన ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ క్రాంతి,కోఆర్డినేటర్లు ప్రవీణ్, వినోద లక్ష్మి , నీలిమ, ఉపాధ్యాయులు, చిన్నారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్క్ అడ్జస్ట్మెంట్ లోపాలపై సమాధానం చెప్పాలి

- **ఫోన్ రికార్డింగ్ అంశంతో అసలు సమస్యను పక్కదారి పట్టించవద్దు: టీ ఎస్ యూటీఎఫ్**



**కల్లూరు, సెప్టెంబర్ 15: ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలో ఇటీవల 8 మంది ఉపాధ్యాయుల బదిలీ సర్దుబాటు లో నిబంధనలు ప్రభుత్వ మార్గదర్శకాలు పూర్తిగా పాటించలేదని టీ ఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆరోపించింది. సర్దుబాటు లో చోటు చేసుకున్న లోపాలు, అసంబద్ధమైన కేటాయింపులను పునః సమీక్షించాలని అధికారులు డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల సర్దుబాటు లో సీనియారిటీ విద్యార్థుల సంఖ్య పాఠశాలల అవసరాలు ప్రభుత్వ మార్గదర్శకాలను పరిగణలోనికి తీసుకున్నారా? అనే విషయాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరింది. ఒక నిర్దిష్ట సంఘానికి అనుకూలంగా కేటాయింపులు జరిగాయన్న అనుమానాలకు తావిచ్చే పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయో కూడా అధికారులు వెల్లడించాలని పేర్కొంది. సర్దుబాటులోని లోపాలపై సమాధానం చెప్పాల్సిన సమయంలో ఫోన్ సంభాషణల రికార్డింగ్ అంశాన్ని తెరపైకి తీసుకురావడం ద్వారా అసలు సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని టీ ఎస్ యూటీఎఫ్ విమర్శించింది. ఫోను రికార్డింగ్ పై చర్చించకూడదని తాము ఎక్కడా చెప్పడం లేదని అయితే ముందుగా ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగినట్లు పేర్కొంటున్న నిబంధనల ఉల్లంఘనలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేసింది. అసలు సమస్యను పక్కనపెట్టి ఇతర అంశాలను ముందుకు తీసుకురావడం సరికాదని సర్దుబాటులోని లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నం కాకుండా అధికారులు వాస్తవాలను సమగ్రంగా పరిశీలించి న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని టీ ఎస్ యూటీఎఫ్ కల్లూరు మండల శాఖ డిమాండ్ చేసింది.

## పెరికసింగారంలో కొలువుదీరిన గణనాథుడు



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్15 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. వినాయక చవితి సందర్భంగా పెద్దపెద్ద విగ్రహాలను తీసుకొచ్చిన భక్తులు అత్యంత వైభవంగా ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు పీఠల మీద కుర్చొని గణనాథుడికి పూజలు చేశారు. పెరికసింగారం తండాలో విగ్రహ దాతలు అజ్మీరా మంగ్యా, కమిటి సభ్యులు అజ్మీరా నాగేశ్వరరావు, రవికుమార్, ప్రేమ్ కుమార్, ప్రశాంత్, హరిప్రసాద్, గోపి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

## జీళ్ళచెరువు కొలువుదీరిన గణనాథుడు



**పాలేరు ఆర్. సీ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి** కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలో వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. వినాయక చవితి సందర్భంగా పెద్దపెద్ద విగ్రహాలను తీసుకొచ్చిన భక్తులు అత్యంత వైభవంగా ప్రతిష్టించారు. ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు పీఠల మీద కుర్చొని గణనాథుడికి పూజలు చేశారు. భక్తులు జై బోలో గణేష్ మహారాజుకు జై, గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణనాథుడికి పూజలు చేశారు. బొద్రాయి బజార్ లో విగ్రహ దాతలు అంబాల వెంకటేశ్వర్లు– సత్యావతి, వినోద్, ఉషా, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య, కమిటి సభ్యులు శ్రీ కాంత్, సైదులు, మీరా, వెంకటరమణ, వీరబాబు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.